


Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com




ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 624 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర ఆదివారం 28 డిసెంబర్ 2025 పేజీలు : 4 వెల : అమూల్యం

# మానవ జన్మ లక్ష్యం ఏమిటి?
# కర్మ, జన్మలు, మోక్షంపై శాస్త్రీయ దృక్కోణం

మానవుడు పుట్టుకతోనే ఒక ప్రశ్నతో ప్రయాణం మొదలుపెడతాడు %-% "నేను ఎందుకు పుట్టాను? ఈ జీవితం యొక్క అసలైన లక్ష్యం ఏమిటి?"
ఈ ప్రశ్నకు సమాధానం భారతీయ తత్త్వశాస్త్రం స్పష్టంగా ఇస్తుంది.
- జన్మ అంటే ఏమిటి ?

జన్మ అంటే మళ్లీ పుట్టడం. మరణానంతరం జీవుడు తిరిగి జన్మిస్తాడు. అయితే ప్రతి సారి మానవ జన్మే వస్తుందనే నియమం లేదు. జీవుడు పొందే జన్మ అతడు గత జన్మలలో సంపాదించుకున్న కర్మలు, జ్ఞానం ఆధారంగా నిర్ణయించబడుతుంది.

- జన్మలలో మానవ జన్మ ఎందుకు విశిష్టం ?

శాస్త్రాల ప్రకారం అన్ని జన్మలలో మానవ జన్మ అత్యంత ఉత్తమమైనది. కారణం %-
%మానవుడికి మాత్రమే బుద్ధి ఉంది.
బుద్ధి ఉన్నచోటే ఎంపిక ఉంటుంది.
ఎంపిక ఉన్నచోటే మోక్ష మార్గం ఉంటుంది.

- కర్మఫల సిద్ధాంతం

జీవుడు తన జీవితకాలంలో చేసే ప్రతి కర్మకు ఫలితం తప్పనిసరి. ఈ కర్మఫలాలు జీవుడితో పాటు ప్రయాణిస్తాయి.

- పుణ్యకర్మలు పక్వమైతే %-% దేవలోకాలలో జన్మ, భోగాల అనుభవం

- పాపకర్మలు పక్వమైతే %-% జంతు, పశు, పక్షి, కీటక జన్మలు

- పుణ్య%-%పాప మిశ్రమ ఫలితమైతే %-% మానవ జన్మ

దేవలోకాల్లో భోగాలు మాత్రమే ఉంటాయి. కర్మ చేయుటకు అధికారం ఉండదు. జంతు జన్మల్లో శరీరం%-%మనస్సు ఉన్నా, బుద్ధి ఉండదు.



అందువల్ల ఈ రెండు జన్మలలోనూ పరమాత్మ సాక్షాత్కారానికి అవకాశం లేదు.

- మానవ జన్మ ప్రత్యేకత

మానవ జన్మలో కర్మఫలాలు అనుభవించవచ్చు. కొత్త కర్మలు చేయవచ్చు. జ్ఞానం సంపాదించవచ్చు. మోక్షానికి మార్గం వేసుకోవచ్చు. అందుకే శాస్త్రాలు మానవ జన్మను "జంతూనాం నర జన్మ దుర్లభం" అని పేర్కొన్నాయి.

- సార్ధకమైన జీవితం అంటే ఏమిటి ?

సాధారణంగా మనిషి జీవన లక్ష్యంగా భావించేది %-% చదువు, ఉద్యోగం, సంపాదన, కుటుంబం, భోగాలు. కానీ వాస్తవం ఏమిటంటే %-% ఎన్ని భోగాలు అనుభవించినా మనస్సులో అసంతృప్తి మిగులుతూనే ఉంటుంది. ఎందుకంటే ఇవన్నీ అనిత్యమైన సుఖాలు. శాశ్వతమైన ఆనందం అనిత్య వస్తువుల ద్వారా లభించదు.
శాశ్వత ఆనందం పొందాలంటే నిత్యమైన వస్తువుతో ఐక్యం కావాలి.

- నిత్యమైనది ఏది ?

శంకరాచార్యులు తత్త్వబోధలో స్పష్టం చేసినట్లుగా %-% "నిత్య వస్త్వేకం బ్రహ్మ, తద్వ్యతిరిక్తం సర్వం అనిత్యం." అంటే నిత్యమైనది ఒక్క పరమాత్మ మాత్రమే. మిగిలినదంతా అనిత్యం.

- మోక్షం అంటే ఏమిటి ?

జీవుడు తన కర్మబంధనాల నుండి పూర్తిగా విముక్తి పొందడం, పరమాత్మునిలో ఐక్యం కావడమే మోక్షం లేదా ముక్తి. ఈ విముక్తి సాధ్యమయ్యేది ఒక్క మానవ జన్మలోనే.

మానవుడికి దేవుడు ఇచ్చిన ఆయుధం %-% బుద్ధి

జంతువులకు మనస్సు ఉంది, కానీ బుద్ధి లేదు.
మానవుడికి బుద్ధి ఉంది %-% ఆత్మానాత్మ వివేకం తెలుసుకోవడానికి, "నేను ఎవరు?", "నా లక్ష్యం ఏమిటి?" అన్న ప్రశ్నలకు సమాధానం వెతకడానికి.

- సద్గురు అవసరం

దేవుని తెలుసుకోవాలనే తపన మనలో మొదలైనప్పుడు, భగవంతుడు మార్గాన్ని చూపిస్తాడు %-% అది గ్రంథ రూపంలో కావచ్చు, సద్గురు రూపంలో కావచ్చు. ఇది అదృష్టం కాదు %-% ప్రయత్నానికి వచ్చే సహకారం.

- భగవద్గీత సందేశం

శ్రీకృష్ణుడు గీతలో స్పష్టం చేస్తాడు %-
%యోగం (కర్మ, జ్ఞాన, ధ్యాన మార్గాలు) అనుసరించినవాడు పూర్తి సిద్ధి పొందకపోయినా, తదుపరి జన్మలో ఉన్నత ఆధ్యాత్మిక కుటుంబంలో జన్మిస్తాడు.

- ముగింపు

కాబట్టి మానవ జన్మను వృథా చేసుకోకుండా %-% సత్సంగం, సత్కర్మ, సేవాభావం, ఆత్మజ్ఞాన అన్వేషణ, ఇవే జీవన మార్గంగా ఎంచుకుంటే,
మానవ సేవే మాధవ సేవగా మారుతుంది
మరియు జీవితం నిజమైన అర్థాన్ని పొందుతుంది.

మోక్షమే మానవ జన్మ యొక్క పరమ లక్ష్యం.




## జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై
# సీఎం చంద్రబాబు సమీక్ష



ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మంత్రులు, ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాల పునర్విభజనపై ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.
గత నెల 27న ప్రభుత్వం జిల్లాల ఏర్పాటుపై ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. ఈ గడువు నేటితో ముగియడంతో, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు వచ్చాయి. ఈ అభ్యంతరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి, తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. సమావేశంలో కొన్ని కీలక ప్రతిపాదనలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా రాజంపేటను కడపలో, రాయచోటిని మదనపల్లె జిల్లాలో, గూడూరును నెల్లూరు జిల్లాలో, పొదిలిని ప్రకాశం జిల్లాలో, రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో కలపడం వంటి అంశాలపై కూడా చర్చించారు. అందిన అన్ని అభ్యంతరాలను సమీక్షించిన అనంతరం డిసెంబర్ 31న పునర్విభజనపై తుది నోటిఫికేషన్‌ను విడుదల చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కాగా, ఇటీవల ప్రకటించిన 3 కొత్త జిల్లాలతో కలిపి రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 29కి చేరనుంది.

# థైరాయిడ్ సమస్యకు దీంతో శాశ్వత పరిష్కారం..

- నిపుణులు చెబుతున్న మాట

థైరాయిడ్ గ్రంథి.. దీనినే అవటు గ్రంథి అని కూడా అంటారు. ఇది మెడ మధ్య భాగంలో గొంతు ముందుండే అవయవం. ఇది వినాళ గ్రంథులన్నింటిలో కంటే పెద్దది.
శరీరంలోని ముఖ్యమైన గ్రంథుల్లో థైరాయిడ్ గ్రంథి ఒకటి. ఇది శారీరక ఎదుగుదలలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఇది గ్రంథి పనితీరు అదుపు తప్పడం వల్ల హైపో థైరాయిడిజం, హైపర్ థైరాయిడిజం వంటి సమస్యలతోపాటు ఆర్థరైటిస్ సమస్యలు కూడా ఏర్పడతాయి.

ఈ థైరాయిడ్ గ్రంథి అయోడిన్ కలిగిన థైరాక్సిన్ అనే హార్మోన్ ను స్రవిస్తుంది. ఇది సాధారణ జీవక్రియ వేగాన్ని నియంత్రిస్తుంది.

థైరాయిడ్ గ్రంథి నుండి విడుదల అయ్యే హార్మోన్ లు ప్రతి కణం పైన ప్రభావాన్ని చూపిస్తాయి. ఇది ఎముకలకు అవసరమయ్యే క్యాల్షియంను క్యాల్సిటోనిన్ హార్మోన్ ద్వారా సమర్థవంతంగా కాపాడుతుంది.

థైరాయిడ్ గ్రంథి టి3, టి4 , క్యాల్సిటోనిన్ హార్మోన్ లను ఉత్పత్తి చేస్తుంది. శరీర అవసరాల నిమిత్తం రక్తంలో హార్మోన్ ల శాతం తగ్గడం లేదా పెరగడం చాలా సాధారణం. మారిన హార్మోన్ల నిల్వల వల్ల కలిగే అనారోగ్య లక్షణాలకు సరైన చికిత్స తీసుకోకపోవడం వల్ల అది హైపోథైరాయిడ్, ఆర్థరైటిస్ వంటి సమస్యలకు దారి తీస్తుంది.

థైరాయిడ్ అసమతుల్యత వల్ల కీళ్లల్లో వచ్చే అతి పెద్ద సమస్య ఆర్థరైటిస్. అంటే కీళ్లలోపల అంతా వాచిపోయి కదిపితే తీవ్రమైన నొప్పి వస్తుంది. కేవలం ఆర్థరైటిస్ వంటి సమస్యలే కాకుండా ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉంటుంది.

కానీ ఈ థైరాయిడ్ సమస్యను శాశ్వతంగా రూపుమాపవచ్చుట.

థైరాయిడ్ ను రూపుమాపడంలో శుద్ధి చేసిన అశ్వగంధ మనకు ఎంతగానో ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనిని హైపో, హైపర్ థైరాయిడ్ లకు మందుగా వాడవచ్చు.

ఆయుర్వేదంలో అశ్వగంధ మొక్కను అనేక అనారోగ్య సమస్యలకు ఔషధంగా ఉపయోగిస్తారు. దీనిని కింగ్ ఆఫ్ ఆయుర్వేద అని కూడా అంటారు.



థైరాయిడ్ గ్రంథి మన శరీరానికి వ్యతిరేకంగా పనిచేయకుండా నివారించడంలో అశ్వగంధ ఎంతగానో ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

అశ్వగంధ అడాప్టోజెన్ గా పని చేస్తుంది. ఇది థైరాయిడ్ సమస్యల నుండి ఉపశమనాన్ని కలిగించి ఆరోగ్యాన్ని పెంపొదిస్తుంది.

అడాప్టోజెన్ లు అన్ని రకాల వయసుల వారికి పని చేస్తాయి. దీనిని పలు రకాల వ్యాధులు ఉన్న వారు కూడా చికిత్సగా వాడుకోవచ్చు.

శాస్త్రవేత్తలు వీటిపై పరిశోధనలు జరిపి ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయని కొన్ని సంవత్సరాలుగా థైరాయిడ్ వ్యాధిగ్రస్తులకు టానిక్ గా వాడుతున్నారు. కనుక దీనిని దీర్ఘకాలికంగా వాడినా కూడా ఎటువంటి దుష్ప్రభావాలు కలగవు.

అశ్వగంధ పొడి రూపంలో తీసుకోలేని వారు దీనితో టీ ని తయారు చేసుకుని తాగవచ్చు. ఈ అశ్వగంధ చూర్ణానికి తులసి ఆకులను కలపడం వల్ల దీని శక్తి మరింతగా పెరుగుతుంది.

శుద్ధి చేసిన అశ్వగంధ 2 నుండి 3 నెలల పాటు క్రమం తప్పకుండా వాడడం వల్ల మాత్రమే మనకు ఫలితం కనబడుతుంది.

అశ్వగంధను ఔషధంగా వాడి థైరాయిడ్ సమస్య నుండి ఉపశమనాన్ని పొందిన వారు కూడా ఉన్నారని, దీనిని వాడడం వల్ల థైరాయిడ్ సమస్య నుండి ఉపశమనం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు.






# విరహం ఎలా మరుగుతోందంటే..

చిలీ లోని
వేడి నీటి బుగ్గలా
కుతకుత ఉడుకుతున్నట్టుంది

ఖతార్ లోని
పర్షియన్ గల్ఫ్ తీరంలా
మంటలు రేపుతున్నట్టుంది

కలహారి ఎడారి లోని
ఎర్ర ఇసుక మేటల నుండి
మరీచిక జారుతున్నట్టుంది

మృతసముద్రం ఒడ్డున
సగం విరిగిన చెట్టు కొమ్మలా
ఊగిసలాడుతున్నట్టుంది

నార్వే లోని రోనాగ్ గార్మో
పర్వతం నుండి మంచు కరిగి
జరజర జారుతున్నట్టుంది

కాలిఫోర్నియా లాంగ్ బీచ్ లో
సప్తవర్ణ వజ్ర సూర్యకాంతిలా
రెపరెపలాడుతున్నట్టుంది

జపాన్ లోని అకిగహరా అడవిలో
చెట్టు చెట్టుకు వేలాడే అస్థిపంజరం
నిస్తేజంగా చూస్తున్నట్టుంది

అమెజాన్ లో పాకురు పట్టిన చెట్టును
అసహనంతో ఎగబాకుతున్న
కప్ప అరుపులోని దుఃఖంలా ఉంది

రాజస్థాన్ లోని పోక్రాన్ గొయ్యిలా
నిర్జీవంగా మారి
ఎడతెరిపి లేకుండా వెక్కిరిస్తోంది

బొమ్మను లాక్కున్న తర్వాత
గుక్క పట్టిన
పాపాయి ఏడుపులా ఉంది

ఏ సందేశానికి జవాబు రాక
ముక్కలై పడి ఉన్న మొబైల్ ఫోన్ లా
నా హృదయం ఉంది

ఇప్పుడు
నన్నెవరు హలో అని పలకరించకండి
మీకు ఏడుపే వినిపిస్తుంది

- మౌనశ్రీ మల్లిక్
8919338546



# విశ్రాంత స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు ఆధ్వర్యంలో విశిష్ట పూజలు

ప్రకాశం జిల్లా, సింహగర్జన ప్రతినిధి (ముత్యాల నరేష్ రెడ్డి) డిసెంబర్ 26 : శీలంవారిపల్లి గ్రామంలో ప్రతి శనివారం విశ్రాంత స్పెషల్ కలెక్టర్ మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త పిడుగు బాబురావు ఆధ్వర్యంలో విశిష్ట పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. శీలంవారిపల్లి గ్రామం నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. వెంకట రంగయ్య, విజయలక్ష్మి దంపతుల కుమారుడైన పోతంశెట్టి రాకేష్ భార్య అమల ఈ అన్న ప్రసాద వితరణకు దాతలుగా వ్యవహరిస్తున్నారని తెలియజేశారు.



# ఐషు చౌదరి: భావోద్వేగాలను నయం చేసే కథలుగా మార్చడం

**భావోద్వేగపరంగా నిజాయితీగా రచన చేసే ఒక కొత్త భారతీయ రచయిత్రి, అంతర్గత ప్రయాణాలు, స్వస్థత మరియు స్వీయ-ఆవిష్కరణ యొక్క నిశ్శబ్ద బలాన్ని అన్వేషిస్తుంది**

తరచుగా భావోద్వేగాలను దాటి వెళ్ళే ప్రపంచంలో, రచయిత్రి ఐషు చౌదరి ఆగి వినడానికి ఎంచుకుంటారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో నివసించే ఐషు రచన చాలా మంది అనుభవించే కానీ అరుదుగా వ్యక్తీకరించే నిశ్శబ్ద పోరాటాలు, అంతర్గత స్వస్థత మరియు భావోద్వేగ లోతును ప్రతిబింబిస్తుంది. ఆమె పుస్తకాలైన లీడర్ ఆర్ఎం మరియు డియర్ పార్ట్ ద్వారా, దుర్బలత్వం బలంగా మారే మరియు పదాలు ఓదార్పుకు మూలంగా మారే స్థలాన్ని ఆమె చెక్కారు.

**– రచయిత ప్రొఫైల్**

ఐషు చౌదరి భావోద్వేగపరంగా నడిచే కథ చెప్పడానికి ప్రసిద్ధి చెందిన భారతీయ రచయిత్రి. జీవితంలోని సవాలుతో కూడిన దశలలో ఆమె రచనా ప్రయాణం స్వీయ వ్యక్తీకరణ యొక్క వ్యక్తిగత రూపంగా ప్రారంభమైంది. ఇక్కడ పదాలు నొప్పి, స్వస్థత మరియు పెరుగుదలను అర్థం చేసుకునే మార్గంగా మారాయి. కాలక్రమేణా ఆమె నిజాయితీ మరియు ప్రతిబింబించే రచన ఆమె మాటలలో పరిచయాన్ని కనుగొన్న పాఠకులతో ప్రతిధ్వనించింది. నాటకీయ కథనాల కంటే, ఐషు భావోద్వేగ స్పష్టత, అంతర్గత ప్రయాణాలు మరియు పాఠకుడితో లోతుగా కనెక్ట్ అయ్యే మానవ అనుభవాలపై దృష్టి పెడుతుంది. ఆమె లీడర్ ఆర్ఎమ్ మరియు డియర్ పార్ట్ రచయిత్రి, ఈ రెండూ భావోద్వేగ స్వస్థత, స్వీయ–వృద్ధి మరియు అంతర్గత బలాన్ని తిరిగి కనుగొనడం అనే ఇతివృత్తాలను అన్వేషిస్తాయి. ఆమె పుస్తకాలు అమెజాన్ మరియు పోతిలో అందుబాటులో ఉన్నాయి. ఐషు ఆమె సృజనాత్మక నిర్మాణ సంస్థ అయిన సుధిక్ష ఫిల్మ్ క్రియేషన్ వ్యవస్థాపకురాలు కూడా,



ఇది కథను విభిన్న సృజనాత్మక ఫార్మాట్లలోకి విస్తరించాలనే ఆమె దీర్ఘకాలిక దృష్టిని ప్రతిబింబిస్తుంది. రచన ఆమె ప్రాథమిక దృష్టిగా ఉన్నప్పటికీ, కథలు పేజీలకు మించి ఉండగలవని మరియు కాలక్రమేణా పరిణామం చెందగలవని ఆమె నమ్ముతుంది.

**ప్ర: రచయితగా మీ ప్రయాణం ఎప్పుడు ప్రారంభమైంది?:**

రచనతో నా ప్రయాణం స్వీయ వ్యక్తీకరణ కోసం వ్యక్తిగత స్థలంగా ప్రారంభమైంది. రచన నా భావోద్వేగాలను అర్థం చేసుకోవడానికి నాకు సహాయపడింది మరియు జీవితంలోని క్లిష్ట దశలలో నాకు స్పష్టతను ఇచ్చింది.ప్ర: మీ రచనను ఏది ఎక్కువగా ప్రేరేపిస్తుంది?జ: మానవ భావోద్వేగాలు నన్ను ఎక్కువగా ప్రేరేపిస్తాయి. నిశ్శబ్దం, బాధ, స్వస్థత మరియు సాక్షాత్కారపు చిన్న క్షణాలు తరచుగా నా కథలకు పునాదిగా మారతాయి. భావోద్వేగాలు సార్వత్రికమైనవి మరియు రచన వాటికి స్వరం ఇవ్వడానికి సహాయపడుతుంది.ప్ర: మీ పుస్తకాల గురించి మాకు చెప్పండి.జ: నా పుస్తకాలు లీడర్ ఆర్ఎమ్ మరియు డియర్ పార్ట్ భావోద్వేగ లోతు మరియు అంతర్గత ప్రయాణాలపై దృష్టి పెడతాయి. అవి చాలా మంది అనుభవించే ఆలోచనలు మరియు భావాలను ప్రతిబింబిస్తాయి కానీ ఎల్లప్పుడూ బహిరంగంగా వ్యక్తపరచవు. పాఠకులు అర్థం చేసుకున్నట్లు మరియు తక్కువ ఒంటరిగా ఉన్నట్లు భావించడంలో సహాయపడటమే నా లక్ష్యం

**.ప్ర: మీ రచన నుండి పాఠకులు ఏ సందేశాన్ని తీసుకోవాలని మీరు కోరుకుంటున్నారు?**

జ: వారి భావోద్వేగాలు చెల్లుబాటు అయ్యేవని పాఠకులు తెలుసుకోవాలని నేను కోరుకుంటున్నాను. నయం కావడానికి సమయం పడుతుంది, మరియు నిశ్శబ్దంలో కూడా మీ స్వరం ముఖ్యమైనది.ప్ర: ఆశావహ రచయితలకు మీరు ఏ సలహా ఇస్తారు?జ: నిజాయితీగా రాయండి. ఆకట్టుకోవడానికి రాయకండివ్యక్తీకరించడానికి రాయండి. పరిపూర్ణత కంటే స్థిరత్వం ముఖ్యం. నిశ్శబ్దంగా అనిపించినప్పుడు కూడా మీ స్వరాన్ని నమ్మండి.

**ప్ర: మీ భవిష్యత్తు ప్రణాళికలు ఏమిటి?**

జ: నేను ప్రజలతో భావోద్వేగపరంగా కనెక్ట్ అయ్యే కథలు రాయడం కొనసాగించాలనుకుంటున్నాను. రచనతో పాటు,



నిజాయితీ మరియు భావోద్వేగాలలో పాతుకుపోయి వివిధ సృజనాత్మక రూపాల్లో కథ చెప్పడాన్ని క్రమంగా అన్వేషించాలని నేను ఆశిస్తున్నాను."రచన ఎల్లప్పుడూ భావోద్వేగాలను అర్థం చేసుకోవడానికి మరియు వాటికి స్వరం ఇవ్వడానికి నా మార్గం."

# "కృత్రిమ మేధాశక్తితో ఆధ్యాత్మికతను జోడిస్తే అద్భుతాలు సృష్టించవచ్చు"

**- పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా**

భీమిలి, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 27 : కృత్రిమ మేధాశక్తితో ఆధ్యాత్మికతను సమన్వయం చేసుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చు అని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా సద్గురువర్యులు అన్నారు. గురువారం 25-12-25వ తేదీ ఉదయం 9:30 గంటలకు భీమిలి ఆశ్రమం 24వ వార్షికోత్సవ సభ ఆశ్రమ ప్రాంగణంలో పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా వారి అధ్యక్షతన ఎంతో వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా సద్గురువర్యులు అనుగ్రహభాషణ చేస్తూ ఆధునిక విజ్ఞానాన్ని ఆధ్యాత్మిక తత్వంతో మేళవించుకొని, మానవత్వపు విలువలతో పయనిస్తే ఆనందమయ జీవితాన్ని పొందవచ్చని అన్నారు. మన దైనందిన జీవన విధానంలో ఎన్నో సమస్యలు, క్షణికావేశాలు, అరిషడ్వర్గాల వల్ల ఏర్పడి, మన మనసులో తుఫానులా విజృంభించి, అల్లకల్లోలం చేస్తున్న తరుణంలో ఆధ్యాత్మిక తత్వంతో శాంతిని, తృప్తిని పొంది తరించవచ్చు. దాని కోసం ప్రతి ఒక్కరూ త్రయీసాధన మార్గాన్ని అనుసరించాలి. తద్వారా శరీర తత్వానికి భుక్తి, మానసిక తత్వానికి తృప్తి, ఆత్మ తత్వానికి ముక్తి అనే మూడు ప్రసాదాలు లభిస్తాయి అన్నారు. అలాగే సహనంతో, సుఖ సంతోషాలతో జీవించే అవకాశం కలుగుతుందని, మనతోపాటు మన తోటి మానవాళికి సేవా విధానంలో తోడ్పడినట్లయితే, సామాజిక సేవ నేత్రము, ఆధ్యాత్మిక సేవ నేత్రము అనే రెండు నేత్రాలు వికసించి, ఈశ్వరత్వాన్ని మానవత్వం రూపంలో పొంది తరించవచ్చు అన్నారు. ఈ దృక్పథంతోనే ప్రతి ఒక్కరూ ప్రకృతిని పరిరక్షించుకోవడం కోసం, గురుదక్షిణగా మూడు మొక్కలు ప్రతి సంవత్సరం నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ సభా కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న పరవస్తు ఫణిశయన సూరి ప్రసంగిస్తూ ఈ పీఠం ఆరవ పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా వారు ఆంధ్ర కవి కులగురువు అని, వారి పద్యాలు సమాజానికి అద్భుతమైన సందేశం అందిస్తున్నాయని చెబుతూ, ఉమర్ ఆలీషా మహాకవి రచించిన కొన్ని పద్యాలను ఆలపించి సభను అలరింపజేశారు. తరువాత మరొక అతిథి ఆచార్య డి.వేంకట రావు మాట్లాడుతూ గురువు



యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ముఖ్యాతిథిగా పాల్గొన్న సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శం అన్నారు. కార్యక్రమంలో గత 25 సంవత్సరాలుగా భీమవరం - కవిశేఖర డా. ఉమర్ ఆలీషా సాహితీ సమితి ద్వారా విశేషమైన సాహితీ కృషి చేసిన పండితులకు శ్రీ హుస్సేన్ షా కవి స్మారక పురస్కారం అందించడం జరుగుతుంది. దానిలో భాగంగా 2025వ సంవత్సరం పురస్కారాన్ని ఆచార్య గోరుగొంతు అక్కుభొట్లు శర్మకి పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా సద్గురువర్యుల దివ్య హస్తాల మీదుగా అందించి, పీఠం పక్షాన ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కుభొట్లు శర్మ ప్రసంగిస్తూ అద్వైత వేదాంత తత్వాన్ని ఈ పీఠంలో సూఫీ తత్వంతో మేళవిస్తూ, ఆచరణాత్మకంగా ప్రబోధిస్తున్నారు. ఈ పీఠం ఆరవ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా మహాకవి రచించిన సూఫీ వేదాంత దర్శము గ్రంథాన్ని అభ్యసించి, తత్వ జ్ఞానం పొంది జన్మ సార్థకతకు ప్రయత్నించాలన్నారు. ఈ పురస్కారం సద్గురువర్యుల ఆశీస్సులకు ప్రతీకగా భావిస్తున్నాను, ఆధ్యాత్మిక సేవకు, సామాజిక సేవకు ప్రతిరూపమైన ఈ తత్వం విశ్వానికి ఆదర్శం అని శ్లాఘించారు. కార్యక్రమంలో అతిథులుగా కలిదిండి గంగరాజు, సూరంపూడి వీరభద్రరావు, ఎస్.వి.సత్యనారాయణ తదితర పుర ప్రముఖులు పాల్గొన్నారు. మాధురి ఆలపించిన గీతం సభ్యులను రంజింపజేయగా,



ప్రొఫెసర్ డా. ఆనంద్ పింగళి ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ చేపడుతున్న సేవలను సభకు వివరించారు. ఈ సందర్భంగా ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు దుప్పట్లు, బియ్యం కిట్లు దాతల సహకారంతో అందించడం జరిగింది. అవధాని యర్రంశెట్టి ఉమామహేశ్వరరావు పీఠం పరిచయం, భీమిలి ఆశ్రమ విశిష్టత తెలియజేయగా, తిరుమలరాజు సుజాత సభా వ్యాఖ్యానం చేశారు. కార్యక్రమంలో పీఠం సెంట్రల్ కమిటీ సభ్యులు ఎన్.టి.వి.ప్రసాద్ వర్మ, భీమిలి కమిటీ సభ్యులు, అనేక ప్రాంతాల నుండి వచ్చిన సభాసభ్యులు అశేషంగా పాల్గొని, సద్గురు దర్శనం పొంది భోజన ప్రసాదం స్వీకరించారు

# బాల్య వివాహం చట్టారీత్యా నేరం - సీఐ ఎం.శ్రీనివాసరావు

ప్రకాశం జిల్లా, సింహగర్జన ప్రతినిధి (ముత్యాల నరేష్ రెడ్డి) డిసెంబర్ 26 : బాల్యవాహం చట్టరీత్యా నేరమని సీఐ ఎం.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షుడు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిర్వహించడం చట్ట వ్యతిరేకమనే వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న అమ్మాయికి, 21 సంవత్సరాలు కంటే తక్కువ ఉన్న అబ్బాయికి వివాహం చేయడం పూర్తిగా చట్టరీత్యా నేరం అని ఆయన అన్నారు. బాల్య వివాహం చేయించే పూజారి, మౌలానా, చర్చి ఫాదర్ శిక్షార్హులు. పెళ్లి చేసిన ఏ ఇతర మత పెద్దలైనా శిక్షించబడతారన్నారు. బాల్య వివాహాలకు సేవలందించే క్యాటరింగ్ బ్యాండ్ మరియు టెంట్ హౌస్ వ్యక్తులకు, ఫంక్షన్ హాల్ నిర్వాహకులకు మరి ఎవరికైనా 2 సంవత్సరాలు వరకు జైలు శిక్ష మరియు రూ.1లక్ష రూపాయల జరిమానా వేయించబడును అన్నారు. బాలవిహాలు జరుగుతున్నట్టు మీ దృష్టికి వస్తే 112, బాలల సంరక్షణ హెల్ప్ లైన్ 18001027222,1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జిలాని భాష తదితరులు పాల్గొన్నారు.







# మద్యం మత్తులో యువత జీవితాలు చిత్తు

**బెల్ షాపులు, సారాయి నిర్మూలించాలనీ సైకిల్ ప్రచార ర్యాలీ**

**- మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ, జేవివి, ప్రజా సంఘాలు డిమాండ్**

పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 26 : మద్యం మత్తులో యువత జీవితాలు చిత్తు కాకుండా చూడాలని కోరుతూ మద్యపానం వ్యతిరేక ప్రచార కమిటీ, జన విజ్ఞాన వేదిక (జెవివి), ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం పట్టణంలో స్థానిక ఉప్పాడ సెంటర్లో ర్యాలీ కార్యక్రమాన్ని జనవిజ్ఞాన వేదిక నాయకులు కొమ్మనాపల్లి అప్పారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మద్యం వద్దు ఆరోగ్యం ముద్దు, బెల్టు షాపులు, మద్యం (సారాయి) నిర్మూలించాలని నినాదాలు చేశారు. అనంతరం ఈ ప్రచారం పిఠాపురం టౌన్ కోటగుమ్మం సెంటర్, మున్సిపల్ సెంటర్ మీదుగా నర్సింగపురం, జములపల్లి, గోకివాడ, జగపతిరాజపురం, పి.తిమ్మాపురం, పి.రాయవరం, రాపర్తి, భోగాపురం, పత్తిపాడు మీదగా గొల్లప్రోలు మండలం గొల్లప్రోలు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ముగించడం జరిగింది. ఈ ర్యాలీని ఉద్దేశించి మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్.సూర్యనారాయణ, జెవివి జిల్లా నాయకులు యు.సత్యనారాయణ, వి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో బెల్ట్ షాపులు మద్యం (సారా) ఏరులై పారుతుందని, యువకులు మత్తుకు బానిసై, విద్యకు దూరమై చెడు మార్గంలో పడున్నారని అన్నారు. మహిళలు తమ భర్తలను కోల్పోయిన కుటుంబాలు అనేకం ఉన్నాయని అన్నారు. వారి పరిస్థితి అత్యంత దయనీయ పరిస్థితులు ఉన్నాయని అన్నారు. మండలంలో ఈ సైకిల్ ప్రసార జాత ముఖ్య ఉద్దేశమని గ్రామాల్లో ప్రజలను సమీకరించి ఆరోగ్యంపై చైతన్యం కలిగించడం, అలాగే నూతన సంవత్సరం మద్యంతో స్వాగతించవద్దు అనే నినాదంతో ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ జాతకు గ్రామాల మహిళలు స్వాగతం పలుకుతూ దారి పొడవునా స్త్రీలు, బాధితులు తమ బాధలను మద్యం, సారా వల్ల పడతున్న ఇబ్బందులను కన్నీటి పర్యంతమై మహిళలు వ్యక్త పరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కె.సింహాచలం, కరణం విశ్వనాథం, జి.ఎస్.భాస్కరాచార్యులు, వి. సూర్యనారాయణ, సి.హెచ్.సతీష్, అల్లం పాపరావు, పిల్లి శ్రీను, కె.రాజు, మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ నాయకులు నేమిశెట్టి గంగబాబు, వి.తలుపులయ్య, వి.డేవిడ్, ఎల్.ఫిలిప్, వి.ఏసమ్మ, వి.యేసు బాబు తదితరులు పాల్గొన్నారు

## శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ద్వార దర్శనం

ప్రకాశం జిల్లా, సింహగర్జన ప్రతినిధి (ముత్యాల నరేష్ రెడ్డి) డిసెంబర్ 26 : ప్రకాశం జిల్లా సి.యస్.పురం మండలము కోవిలంపాడు పంచాయతి శీలంవారిపల్లి గ్రామంలో డిసెంబర్ 30వ తేదీ నుంచి జనవరి 2తేదీ వరకు విశిష్ట పూజా కార్యక్రమాలు జరుగుతాయని దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త మరియు విశ్రాంత స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి విశేష పూజలు, ప్రత్యేక అలంకరణ చేయడం జరుగుతుందన్నారు. స్వామి వారికి ఆలయ అర్చకులు పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించడం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త మరియు విశ్రాంత స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు కోరారు.



# ఈ గెలుపు నాది కాదు నా సపోర్టర్స్ అండ్ ఫ్యామిలీది

## - బిగ్ బాస్ టాప్ 5 ఫైనలిస్ట్ హీరోయిన్ సంజనా గర్లాని

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 27 : "ఓ ఐదేళ్ళ క్రితం నా ప్రమేయం లేకుండా జరిగిన ఓ సంఘటన నా జీవితాన్ని, కెరీర్ ని ఒక కుదుపు కుదిపేసింది. అయితే స్వతహా నేను ఫైటర్ ని. అందుకే ప్రతికూల పరిస్థితులతో నేను పెద్ద పోరాటమే చేశాను. చివరికి విజేతగా నిలిచాను" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. బిగ్ బాస్ సీజన్-9లో టాప్ 5 ఫైనలిస్ట్ గా నిలిచిన ప్రముఖ హీరోయిన్ సంజనా గర్లాని. ఒడిదుడుకుల్లో తన వెన్నంటి నిలిచిన తన కుటుంబానికి, శ్రేయోభిలాషులకు, అభిమానులకు ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. బిగ్ బాస్ సీజన్ -9లో టాప్ 5 ఫైనలిస్ట్ గా నిలిచిన సంజన మీడియాతో ప్రత్యేకంగా సమావేశమై, బిగ్ బాస్ అనుభవాలను, అనుభూతులను పంచుకున్నారు. బిగ్ బాస్ నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని, ఈ అనుభవంతో తన కెరీర్ లో ఫ్రెష్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయనున్నానని ఆమె తెలిపారు. ముఖ్యంగా జీవితంలో తాను మళ్ళీ గర్వంగా తలెత్తుకుని తిరిగేందుకు కారణంగా నిలిచిన బిగ్ బాస్ కి ఎప్పటికీ ఋణపడి ఉంటానని సంజనా ప్రకటించారు. బిగ్ బాస్ హోస్ట్ అక్కినేని నాగార్జునకు ఈ షోలో పాల్గొన్నాక మరింత పెద్ద ఫ్యాన్ అయిపోయానని ఆమె పేర్కొన్నారు. ఇకపై తెలుగు సినిమాలపై మరింత దృష్టి సారిస్తానని, ఇప్పటికే కొన్ని ఎంక్వైరీస్ వచ్చాయని అన్నారు. రెబల్ స్టార్ ప్రభాస్ "బుజ్జిగాడు మేడ్ ఇన్ చెన్నై"లో త్రిష చెల్లెలిగా నటించిన సంజనా.... ఆ చిత్రంలోని ఓ పాపులర్ డైలాగ్ చెప్పి, అభిమానులను అలరించారు. తనను సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరూ గర్వపడేలా ఇకపై నడుచుకుంటానని సంజనా అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన 'విజనరీ వౌస్'కి సంజనా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





# పవన్ హీరోయిన్ రెట్రోలుక్ అదిరింది!

ఈ ఏడాది పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటించిన -ఓజీ-తో బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకుంది కన్నడ సోయగం ప్రియాంక అరుళ్‌మోహన్. ఈ మూవీ అందించిన సక్సెస్‌తో రెట్టించిన ఉత్సాహంతో ఉన్న తను 2026లో మూడు క్రేజీ సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించడాని సిద్ధమవుతోంది. తమిళంలో రెంగు సినిమాలు చేస్తున్న ప్రియాంక కన్నడలో డాలీ ధనంజయ హీరోగా కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్న -666: ఆపరేషన్ డ్రీమ్ థియేటర్-లో నటిస్తోంది. హేమంత్ ఎం. రావు దర్శకుడు. 1970వ దశకం నేపథ్యంలో ఈ సినిమా కథ సాగనుందని తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన శివరాజ్‌కుమార్, డాలీ ధనంజయ వింటేజ్ లుక్స్ సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. భారీ క్రేజీ కాస్టింగ్‌తో పాటు టాలెంటెడ్ టెక్నీషియన్‌లు వర్క్ చేస్తున్న ఈ మూవీపై శివరాజ్ కుమార్‌తో పాటు డాలీ ధనంజయ కూడా భారీ అంచనాలు పెట్టుకున్నాడు. 70వ దశకం నేపథ్యంలో సాగే ఈ మూవీ కోసం ఆ టైమ్‌ని రీక్రియేట్ చేస్తూ మేకర్స్ పలు సెట్‌లని



రూపొందించారు. ఈ భారీ సెట్‌లలో ప్రస్తుతం షూటింగ్ జరుగతోంది. భారీ ఖర్చుతో నిర్మించిన ఈ సెట్‌లు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని కన్నడ వర్గాలు అంటున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా క్రేజీ హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్ ఫస్ట్ లుక్‌కు సంబంధించిన రెండు వేరు వేరు పోస్టర్లని మేకర్స్ శనివారం విడుదల చేశారు. ఈ పోస్టర్లలో ప్రియాంక వింటేజ్ లుక్ సినీ లవర్స్‌తో పాటు ఆమె అభిమానుల్ని సర్‌ప్రైజ్ చేస్తోంది. ఫస్ట్ ఫొటోలో ప్రియాంక వెనుక బంగారు వర్ణంలో కనిపిస్తున్న చంద్రుడిని చూపించారు. లావెండర్ రంగు ఉన్న షర్ట్, పూల డిజైన్ ఉన్న స్కర్ట్ ధరించింది. పోస్టర్‌లో మాళవిక వింజేట్ లుక్‌తో మోడ్రన్ స్టైల్‌లో ఉన్న తనని చూపించారు. వింటేజ్ లుక్‌లో కనిపిస్తూనే నేటి కాలం నాటి ఇయర్ ఫోన్స్‌ని తను ధరించినట్టుగా చూపించడంతో ఇదొక టైమ్ ట్రావెల్ స్టోరీ అని అంతా భావిస్తున్నారు. రెండవ పోస్టర్‌లో హ్యాట్ ధరించి రెట్రో లుక్‌లో కనిపిస్తున్న ప్రియాంక సినిమాపై అంచనాల్ని పెంచేస్తోంది. చేతికి, మెడలో ముత్యాల హారాలు, చేతులకి బ్లాక్ గ్లౌసెస్ ధరించి ఇది కూడా క్లాసిక్ టైమ్‌లో సాగే వింటేజ్ లుక్‌లా కనిపిస్తోంది. ఒక విధంగా చెప్పాలంటే రెట్రో లుక్‌లో కనిపిస్తోంది. ఇక ఈ మూవీని 1970వ దశకం నేపథ్యంలో రూపొందిస్తుండటంతో ఆ టైమ్ పీరియడ్‌కు సంబంధించిన భారీ సెట్‌లని రూపొందిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించిన ప్రత్యేక వీడియోని జనవరిలో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. భారీ బడ్జెట్‌తో పీరియాడిక్ ఫిల్మ్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీని కన్నడతో పాటు తెలుగులో మాత్రమే రిలీజ్




Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com


VVK
VISION VVK HOUSING INDIA PVT. LTD.
Enriching Your Lifestyle
PRESENTS
FNCC NEW YEAR FEST & CINE AWARDS
AN ASSOCIATION WITH
వి.బి.ఎంటర్‌టైన్‌మెంట్స్
BULLITHERA AWARDS - 2025
FNCC, FILMNAGAR, JUBILEE HILLS, HYD.
31 DECEMBER 2025.
AT 5:30 PM ONWARDS
SHRI K S RAMARAO GARU
PRESIDENT OF FNCC
FAMOUS FILM PRODUCER
SHRI. V VIJAYAKUMAR
CMD OF VVK HOUSING INDIA PVT LTD
VISHNU BOPPANA
FOUNDER CEO - VBENTERTAINMENTS
EC MEMBER OF MAA
Sreemitra
TOWNSHIPS PVT. LTD.
NCD
NIKHILA CONSTRUCTIONS AND DEVELOPERS
MUKUNDA
JEWELLERY
BHAMA
EMPORIO
VIYARA
Shreenija
OUR PARTNERS
FNCC
MERAHOARDINGS
సింహగర్జన
PRACHARAM MEDIA
WE BUILD YOUR BRAND


JNF
JEEVA NADI FOUNDATION, INDIA
BBR ROYAL RAMP PRESENTS
MR. & MR ELITE
SAMAGRA PURUSHA
BBR
Royal Ramp
ASSOCIATED WITH
JEEVANADHI
FOUNDATION
AGE GROUP
MR. AGE 18 TO 30 YEARS
MR ELITE. AGE 30 TO 50
YEARS
JOIN US
REGISTRATION FEE
3000/-
COMING
SOON
Stay Tuned
HYDERABAD
CONTACT US :
8106824191
8501887794
BAE
ప్రజా వాణి
PRAJAVANI
సింహగర్జన